# TSKC - PLACEMENTS (2021 - 2022)

## సిటీ కళాశాలలో ప్రాంగణ నియామకాలు



దిశ, చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో కళాశాలకు చెందిన ఇరవైఆరు మంది విద్యార్థులు వివిధ సంస్థలలో సంవత్సరానికి 2.8 నుంచి 5 లక్షల గౌరవ వేతన ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ సొల్యూషన్స్, ఫార్మా, హోమియో రంగాలకు చెందిన 11 కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో వివిధ దశల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మరో 13 మంది విద్యార్థులు, ఆయా సంస్థల నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందుకున్నారని, విద్యార్థులంతా తమ డిగ్రీ ఫైనల్ పరీక్షల అనంతరం విధుల్లో చేరవచ్చన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న విద్యార్థులను ప్రిన్సిపాల్ బాల భాస్కర్, కార్యక్రమ నిర్వాహకులు డా.ఝాన్సీరాణి, డా.వాసుదేవరెడ్డి, డా.కృష్ణ చంద్ర, డా.మల్లికార్జున్, ఇతర అధ్యాపకులు అభినందించారు.

Thu, 09 June 2022
https://epaper.dishadaily.com/c/68519897

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సిటీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు



నియామకపు పత్రాన్ని తీసుకుంటున్న ఓ విద్యార్థి

చార్మినార్ జూన్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సిటీ కళాశాలలో టీఎస్ కేసీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో కళాశాలకు చెందిన 26 మంది విద్యార్థులు వివిధ సంస్థల్లో రూ. 2.8 లక్షల నుంచి రూ. 5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.బాల భాస్కర్ తెలిపారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ సొల్యూషన్స్, ఫార్మా, హోమియో రంగాలకు చెందిన 11 కంపెనీల్లోని ఉద్యోగాలకు వీరు ఎంపికైనట్లు వెల్లడించారు. విద్యార్థులంతా డిగ్రీ ఫైనల్ పరీక్షల అనంతరం విధుల్లో చేరవచ్చని అన్నారు.

## 26 మందికి ఉద్యోగాలు

చార్మినార్: ప్రభుత్వ సిటీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఇంటర్వ్యూలో 26 మంది విద్యార్థులు వివిధ సంస్థల్లో రూ.2.8 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వార్షికాదాయంతో ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరో 13 మంది విద్యార్థులు డిగ్రీ ఫైనల్ పరీక్షల అనంతరం విధుల్లో చేరవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్‌తో పాటు డాక్టర్ ఝాన్సీ రాణి, డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ కృష్ణచంద్ర, డాక్టర్ మల్లికార్జున్ అభినందించారు.



విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్

సాక్షి హైదరాబాద్
Thu, 09 June 2022
https://epaper.sakshi.com/c/68519983

# సిటీ కాలేజీలో జాబ్ మేళా

చార్మినార్, జూన్ 8 : కాలేజీ ప్రాంగణ నియామకాల్లో సిటీ కాలేజీ విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించారని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కాలేజీ ప్రాంగణంలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ నియామకాల్లో వివిధ సంస్థలు విద్యార్థులకు తమ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ సందర్భంగా బాలభాస్కర్ మాట్లాడుతూ 11 కంపెనీలు 26మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలను పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు ఝూన్సీరాణి, వాసుదేవరెడ్డి, కృష్ణ చంద్ర, మల్లికార్జున్ అభినందించారు.